


STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 84 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 02 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్



## మా దిశ సరైంది.. మా వేగం



- వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర
- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు

### అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ

**న్యూఢిల్లీ,జూన్2(సమయజ్యోతి):**

**అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు.**

విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

2



## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

### పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్,జూన్2(సమయజ్యోతి):**

ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెల్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**జనగామ,జూన్2(సమయజ్యోతి):**

ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



2

## తెలంగాణ ఆకాంక్షల మేరకు పాలన

**ఖమ్మం,జూన్2(సమయజ్యోతి):**

తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు అనగుణంగా కార్యక్రమాలను తీసుకుని వెలుతున్నామని చెప్పారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాలచూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు.



## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం

- 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం
- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

08



## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

### అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట,జూన్2(సమయజ్యోతి):**



బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్ధిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్ధిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ- అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు- చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు-న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

పోస్టాఫీసులు..ఆర్‌బిఐ శాఖల్లో మార్పు

ఆర్‌బిఐ కీలక ప్రకటన

02

## షబ్బీర్ అలీ ఆదిలాబాద్‌లో తెలంగాణ స్థాపన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధికి తీసుకువచ్చిన విజన్‌ను ప్రదర్శించారు.

**ఆదిలాబాద్, జూన్ 2, 2025**

తెలంగాణ రాష్ట్ర స్థాపన దినోత్సవాన్ని ఆదిలాబాద్‌లో జాతీయత భావంతో, అభివృద్ధికి కొత్తగా కట్టుబడుతునూ జరుపుకున్నారు. ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి అధికారిక వేడుకలకు నాయకత్వం వహించారు.అతిథిగా మాట్లాడుతూ, షబ్బీర్ అలీ తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి, రాష్ట్ర స్థాపనలో కీలక పాత్ర వహించిన శ్రీమతి సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు విడిచిన వీరయోధులకు ఘన నివాళులు అర్పించి, పదిహేను దశాబ్దాల పాటు స్వతంత్రత కోసం పోరాటం చేసిన కవులు, విద్యార్థులు, రైతులు, పత్రికా ప్రముఖులు, మహిళలు, రాజకీయ నాయకుల చొరవను గుర్తుచేశారు."తెలంగాణ 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందిఈ రాష్ట్రం ప్రజల సహనం, బలిదానాలు, ఐక్యతతో నిర్మితమైంది" అని షబ్బీర్ అలీ చెప్పారు.

మిగతా 2 లో



మొదటిపేజీ తరువాయి

# మా దిశ సరైంది. మా వేగం సరైంది..

2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో -ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

# 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

ముంబై,జూన్2(సమయజ్యోతి):

2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ పక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవ డానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది. ఇంకా తమ వద్ద ఈ నోట్లు ఉన్నవారు వీలైనంత త్వరగా వాటిని సరైన మార్గంలో మార్చుకోవాలని సూచించింది. నగదు పరిమితిని నియంత్రించేందుకు, నల్లధనం నిలుపుదల, క్లీన్స్ నోట్ల పాలసీ అమలు వంటి కారణాలతో 2023లో రూ.2 వేల నోట్లు- మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇవి చెలామణిలో ఉండకుండానే క్రమంగా బ్యాంకులు తిరిగి స్వీకరిస్తున్నాయి. ఆర్బీఐ ఈ పక్రియపై స్పష్టతనిచ్చిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఆలస్యం చేయకుండా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కే పరశురాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బందితోపాటు మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మదుర్గాప్రసాద్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జోగెల్లి నాగరాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మల్లేష్, ఎల్లం, భాను పాల్గొన్నారు.



# అభివృద్ధిలో కెసిఆర్..అబద్ధాలో రేవంత్ అగ్రగామి

**మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు**

**రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా**

**ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది**

**తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్**

హైదరాబాద్,జూన్2(సమయజ్యోతి):

అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు.

మొదటిపేజీ తరువాయి

# షబ్బీర్ అలీ ఆదిలాబాద్‌లో తెలంగాణ స్థాపన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధికి తీసుకువచ్చిన విజన్‌ను ప్రదర్శించారు.

**మహిళల సాధికారత, ఉత్సాహవంతమైన తెలంగాణ నిర్మాణంకాంగ్రెస్ ప్రభుత్వ ఆత్మీయాభివృద్ధి ప్రణాళిక 'రైజింగ్ తెలంగాణ' దృష్టిపై షబ్బీర్ అలీ స్పష్టత ఇచ్చారు. ఆయన మహిళల కోసం తీసుకొచ్చిన పలు కార్యక్రమాలను వివరించారు:**

- ఇందిరా మహిళా శక్తి మిషన్: మొదటి సంవత్సరంలో ?21,000 కోట్లు వడ్డీరహిత రుణాలుగా మహిళలకు పంపిణీ చేశారు
- మహిళల వ్యాపార అభివృద్ధికి క్యాంటీన్లు, యూనిఫామ్ దిర్ఘదైక కేంద్రాలు, సోలార్ ప్రాజెక్టులు, పెట్రోల్ బంకులు ప్రారంభం
- హైటెక్ సిటీలోని శిల్పరామంలో మహిళల ఉత్పత్తులను ప్రదర్శించడానికి 100 స్టాల్లు ఏర్పాటు
- మహిళల స్వయసహాయ సమూహాల ద్వారా TSRTC కోసం 600 బస్సులు కొనుగోలు చేయబడినవి, వాటిలో 150 బస్సులు ఇప్పటికే నిర్వహణలో

**రైతు సంక్షేమం: ప్రభుత్వ శ్రద్ధా కేంద్రం**

**కేంద్ర వ్యవసాయ సంక్షేమ పథకాలను షబ్బీర్ అలీ గుర్తుచేసారు:**

2 లక్షల రైతు రుణమాఫీతో 25.35 లక్షల రైతులకు ?20,617 కోట్లు ప్రయోజనం

- రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ఇది ప్రభుత్వానికి సంవత్సరానికి ?15,333 కోట్లు వ్యయం
- రైతుభరోసా పథకం మేరకు ఎకరంకు ?12,000 పెంపు
- ఇండిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని రైతు కార్మికులకు వార్షిక ?12,000 సహాయం

నాణ్యత గల బియ్యం క్వింటల్‌కు ?500 బోనస్‌బీ తెలంగాణ 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం ముందుంది, 8,000 కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలుఉద్యోగాలు, భూ సంస్కరణలు, సామాజిక న్యాయంఉద్యోగాలు, భూసంబంధిత చట్టాల గురించి షబ్బీర్ అలీ వివరించారు:కేవలం 16 నెలల్లోనే 60,000 పైగా ఉద్యోగాలు భర్తీ చేశామన్న విషయం, పోలీసు, విద్య, ఆరోగ్య, సాగు, సింగరేణి కొలియరీస్ లాంటి విభాగాల్లో నియామకాలు కొనసాగుతున్నాయి పారదర్శకమైన, వివాద రహిత భూమి హక్కుల కోసం భూ భారతీ-2025 చట్టాన్ని ప్రవేశపెట్టారు

**విద్య, ఆరోగ్య రంగాలలో సంస్కరణలు**

**కాంగ్రెస్ ప్రభుత్వం విద్య మరియు ఆరోగ్య రంగాల్లో మార్పులు తీసుకువచ్చింది:**

ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలను పెంచేందుకు రాష్ట్ర విద్యా కమిషన్ ఏర్పాటుచేసింది SC, ST, BC, మైనారిటీ విద్యార్థుల కోసం ?11,600 కోట్లు ఖర్చు చేసి 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నదిహాస్టల్, మెస్ అలవెన్స్‌లను పెంచి విద్యార్థుల శ్రేయస్సుకు దోహదంముగింపు మాటల్లో, షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమంపై కట్టుబడిని మళ్లీ గుర్తు చేసుకున్నారు:"కాంగ్రెస్ పేదల, ప్రజల పార్టీ. మనం ఇచ్చే ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుతాం."ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పోలీసు సూపరింటెండెంట్ అఖిల్ మహాజన్, ఎన్నికైన ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.















# బీఆర్ఎస్‌లో చీలికలు ఒంటరిగా కావిత, విదేశాల్లో కేటీఆర్, మౌనంగా కేసీఆర్

**సమాజయోతి, హైదరాబాద్, జూన్ 2:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతుండగా, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) లో ఆంతర్య విభేదాలు, రాజకీయ అసమంజసతలు గట్టిగా కనిపిస్తున్నాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఈ ఉత్సవాల్లో రాష్ట్ర స్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట?ఖ చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కుటుంబానికి చెందిన ఎవరూ అధికారిక కార్యక్రమంలో హాజరుకాలేదు.

మాజీ ముఖ్యమంత్రి కుమార్తె, తెలంగాణ జగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కావిత, పార్టీ కార్యక్రమానికి భిన్నంగా తన స్వంత దారి ఎంచుకున్నారు. ఆమె ఈ ఉదయం తెలంగాణ జగృతి కొత్త కార్యాలయంలో జాతీయ పతాకం, జగృతి పతాకాన్ని ఎగురవేసి ఒక రాజకీయ సందేశాన్ని పంపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న దర్యాప్తు విషయంలో పార్టీ నేతల మౌనంపై ఆమె గతకొంతకాలంగా తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కావిత సోదరుడు కెటి రామారావు (కేటీఆర్) ప్రస్తుతం యూకే, యుఎస్ పర్యటనలో ఉన్నారు. డల్లాస్‌లో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నిర్వహించే సిల్వర్ జూబిలీ వేడుకల్లో పాల్గొననున్నారు.

కేసీఆర్ ఏ కార్యక్రమంలోనైనా పాల్గొంటారా అన్న విషయమై ఇప్పటివరకు స్పష్టత లేదు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకుడు మధుసూదనాచారి పార్టీ జెండా ఎగురవేశారు. మాజీ నీటిపారుదల మంత్రి, కేసీఆర్ మేనమామ హరీష్ రావు, వివాదంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ రాజకీయ ఉద్రిక్తతలు రానున్న రోజుల్లో మరింత పెరగనున్న సూచనలు కనిపిస్తున్నాయి. జూన్ 5న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేపడుతున్న పీసీ ఘోష్ కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంది. జూన్ 6న హరీష్ రావును కూడా కమిటీ సమన్లు జారీ చేసింది.

కేసీఆర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ పెద్దలు నిరసనలు చేయకపోవడాన్ని కావిత తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ జగృతి ఆధ్వర్యంలో జూన్ 4న నిరసన నిర్వహిస్తామని ప్రకటించారు. "బీఆర్ఎస్, తెలంగాణ జగృతి అన్నీ కేసీఆర్‌కు రెండు కళ్లవంటివి" అని ఆమె అన్నారు.

ఈ అంతర్గత గందరగోళం మధ్య బీఆర్ఎస్ బాహ్య ఆరోపణలను కూడా ఎదుర్కొంటోంది. మధుసూదనాచారి, హరీష్ రావు కాంగ్రెస్ పార్టీపై "అబద్ధ ప్రచారం" చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ చేసిన ఆరోపణలపై హరీష్ రావు ఖండించారు. తాను బీజేపీ ఎంపీ, మాజీ బీఆర్ఎస్ నేత ఈటల రాజేందర్‌ను కలిశానన్న వాదనను తిప్పికొట్టారు. ఈటల కూడా జూన్ 9న పీసీ ఘోష్ కమిటీ ఎదుట హాజరుకానున్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాష్ట్రం ఘనంగా జరుపుకుంటున్నప్పటికీ, అధికార బీఆర్ఎస్ మాత్రం అంతర్గత విభేదాలు, విచారణల మబ్బుల్లో ఊగిసలాడుతోంది. పార్టీ భవిష్యత్ దిశపై ప్రశ్నలు రేకెత్తిస్తున్న ఈ రాజకీయ పరిస్థితులు మరింత తీవ్రతను సంతరించుకుంటున్నాయి.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ -చైర్మన్ అనిల్ ఈరవత్రి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. జిల్లా బాలభవన్, ఇతర డాన్స్ అకాడమీల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పేరిణి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా బాలభవన్ చిన్నారులు తల్లి భారతి వందనం గీతంపై నృత్య ప్రదర్శనతో పాటు ఆత్మ రక్షణ ఆవశ్యకతను చాటుతూ కర్రసాము విద్యను ప్రదర్శించారు. సతీష్ డ్యాన్స్ మాస్టర్ నేతృత్వంలో శివా ఆర్ట్స్ కళాకారులు పేరిణి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. సిద్దార్థ కళాక్షేత్రం విద్యార్థులు శివస్తోత్రం పై సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. శివాని నాట్యాలయం చిన్నారులు గిరిజన సంస్కృతిని చాటేలా లంబాడా నృత్యంతో తమ ప్రతిభను చాటుకున్నారు. చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్, సీ.పీ, ఇతర అధికారులు కళాకారుల వద్దకు వెళ్లి వారిని అభినందించి జ్ఞాపికలు బహూకరించారు. కాగా, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. బీసీ సంక్షేమ శాఖ, గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్యం, అగ్నిమాపక, రవాణా శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర నిఘా కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన డ్రోన్ వ్యవస్థను పరిచయం చేస్తూ ప్రయోగాత్మకంగా పనితీరును ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

# ప్రజా సేవాభవన్ లో రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కంది శ్రీనివాస రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఎన్నో ఆశయాలతో ఆకాంక్షలతో సాధించుకున్న తెలంగాణ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చాలా వెనుకబడిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.తెలంగాణా రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.స్వరాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పని చేస్తూ వారి విశ్వాసాన్ని పొందిందన్నారు.పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నోమంచి పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్,నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ,నాగర్ కర్ శంకర్,ముజాహిదీన్,లోక ప్రవీణ్ రెడ్డి,సుధాకర్ గౌడ్,బండి దేవిదాస్ చారి,బండారిసతీష్,జాఫర్ అహ్మద్,రామ్‌కుమార్,ఎంఎ షకీల్,రఫీక్,ఆశన్న,మంచాల మల్లయ్య,దీపక్ రావు,కందుల సుఖేందర్,రమేష్,ప్రభాకర్,అబ్దుల్లా,అంజద్,అయాష్,ఫాజిల్,దేశెట్టి ప్రభావతి,లతా,సోనియా,శ్రీలేఖ,అఫ్రోజ్ ,షబానా,మందాకినితదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి 20 వరకు రెవెన్యూ గ్రామాల సదస్సులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



ఈనెల 3 నుండి 20 వరకు బాల్కొండ మండలంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 అంశంపై రెవెన్యూ గ్రామాల వారీగా ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు సోమవారం తహసిల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు. 3న జలాపూర్, 4న కిషన్ నగర్, 5న వన్నెల్ బి ,6న బోదేపల్లి, 9న చిట్టాపూర్, 10న బాల్కొండ, 11న నాగపూర్ లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు.

# జెడ్పీ కార్యాలయంలో పతాకావిష్కరణ గావించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చైర్మన్ అనిల్ ఈరవత్రి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.



# రైతులకు విత్తనలనూ పంపిణీ చేసిన బోథ్

## -ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ జూన్ 2 బజార్ హత్నూర్ బోథ్**

పొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే పంపిణీ చేయబడుతున్న కందుల సీడ్స్ కార్యక్రమాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు కందుల సీడ్స్ ప్యాకెట్లనురైతులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక


## సంపాదకీయం

# విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది.

ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.రికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

# రక్త ప్రసరణ మార్గానికి ఆద్యులు విలియం హార్వే





మానవ శరీరం లో రక్తం ప్రధాన పాత్ర పోషిస్తుంది ఆరోగ్య వంతుడి లో సుమారు అయిదు నుండి ఆరు లీటర్ల రక్తం ఉంటుంది నేడు అనేక మంది రక్త లేమితో భాద పడుతూ వున్నారు రక్తం రక్త నాళాలలో ప్రశరణ చేస్తుంది అలాంటి రక్తము మీద ఎన్నో పరిశోధనలు చేశాడు విలయం హార్వే విలియం హార్వే ఏప్రిల్ 1, 1578 న జన్మించారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకుడయ్యాడు. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విలియం హార్వేకు దక్కుతుంది. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం పుచ్చుకున్నాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చుకొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొందగలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితుడయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నుడెవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసుకోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలుదేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఈయనలో బయలుదేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఈయన లెక్చరర్ గా నియమింప బడ్డారు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయసాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసుకున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టుకోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయబడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసుకున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకోగలిగాడు.మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయాకారంలో ప్రవహిస్తుందని తెలుసుకున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. వీరు జూన్ 3 1657 లో మరణించారు మంచి ఆహారపు అలవాట్లు పెంపొందించు కుని బలవర్ధక పౌష్టికాహారం తీసుకుంటే రక్తము వృద్ధి అవుతూ వుంది శరీరం లో రక్తం తక్కువ కాకుండా చూసుకోవాలి

**కామిడి సతీష్ రెడ్డి ములుగు పల్లి ఉన్నత పాఠశాల భూపాల్ పల్లి జిల్లా**

**జూన్ 3న విలియం హార్వే వర్ధంతి సందర్భంగా**

# పాఠశాల అభివృద్ధికి పార్టీలు అతీతంగా సహకరిస్తాం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**



అమరచింత మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల. క్రీడా మైదానాల అభివృద్ధి కోసం వివిధ రాజకీయ పార్టీల నాయకుల అందరం సహకరిస్తామని పేర్కొన్నారు ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన రాజకీయ పార్టీ నాయకులు సమావేశంలో పలువురు మాట్లాడుతూ క్రీడా మైదానాన్ని పరిరక్షించడం లో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని కోరారు. ఇంధనాలు కంపెనీ వారు అదనపు గదుల నిర్మాణానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.. పాఠశాల అభివృద్ధి కోసం భవనాలు నిర్మిస్తూనే క్రీడా మైదానాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు పేర్కొన్నారు.పట్టడానికి అతి విశాలమైన క్రీడామైదానం పాఠశాల ఆవరణలోనే ఉండడంతో అదనపు గదులు వచ్చిన క్రీడాకారులకు,వాకర్లకి ఇబ్బంది లేకుండా నిర్మించాలని పలువురు సూచించారు ఇప్పటికే పాఠశాల ప్రహరీ గోడను ధ్వంసం చేయడం వల్ల రాత్రి వేళలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి ధ్వంసమైన పహారి గోడను పునర్నిర్మించాలని తీర్మానించారు. పాఠశాల ఆవరణలో పురాతన భవనాలను శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించే విధంగా ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తొలగించే ఆస్థానంలో కొత్త భవనాలు నిర్మించి మైదానాన్ని పరిరక్షించుకుంటామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. పాఠశాల అభివృద్ధి కోసం ముక్తాకంఠంతో అన్ని పార్టీల నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు మంగ లావణ్య ఆంజనేయులు, బిజెపి పార్టీ సినియర్ నాయకుడు మాజీ ఎంపీటిసి మెర్వ రాజు, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సిములు గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి,ఎస్. అజయ్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఏ. భాస్కర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కంకలి రాజన్న, పాఠశాల ఉపాధ్యాయులు వైదూర్య, అనురాధ, అగ్రిఫా, వేనా చారి, సునీత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ ఓరుగంటి తిరుపతి ఆధ్వర్యంలో వేద పండితులు మాటూరి హరీశ్వరాచారి, స్వామివారి మూల విగ్రహ అభిషేకము, సహస్రనామ పూజలు, అగ్ని ప్రతిష్ట, మూలమంత్రహవనం, స్వామివారి కళ్యాణ మహోత్సవం, తీర్థ ప్రసాద వితరణ, వందలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు చింతోజు రాజారాం, శంకర్, నారాయణ, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు నర్మల సద్గుణ చారి, ప్రధాన కార్యదర్శి కల్వకోట రాజు, గౌరవ అధ్యక్షులు తిరుపతయ్య, నాయకులు రుద్రోజు రమేష్, మేడోజు లక్ష్మీరాజం, చింతోజు బ్రహ్మచారి, మారోజు నందు, బంట్రోతు విశ్వనాథం, దుంపేట నరసింహ చారి శ్రీనివాసు, బదనకల్ సత్యనారాయణ, బాలస్వామి పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య

సమయజ్యోతి న్యూస్ నిర్మల్

బ్యూరో జూన్ 02.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా చెర్మన్ పోలీసులు గౌరవ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్మల్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండేళ్లునిండాయని, ఈవిశిష్టసందర్భంలో వేడుకలకు విచ్చేసిన జిల్లాప్రజలకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపేరు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపథకం వంటి పథకాల ద్వారా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తోందని జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆతర్వాత విద్యారులకు బహుమతులను అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకరంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు. నిర్మల్‌జిల్లాలో మాదకద్రవ్యాలనిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఛైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేకు కత్తిరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకుపటిష్టమైన



చర్యలుచేపడుతున్నామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో కళాజాత ప్రదర్శనల ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు, ఎస్సి, ఎస్టి అట్రాసిటి, బాలల చట్టాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా కళాశాలలు,విద్యాసంస్థలలో అవగాహనాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల వివరాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

సమయజ్యోతి న్యూస్ జూన్ 2 బజార్

హత్నూర్ బోథ్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆనాడు కేసీఆర్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి పోరాటానికి సిద్ధమయ్యారు. 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి ఉద్యమాన్ని నడిపించి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో నినాదంతో 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత జూన్ 2 2014 న స్వరాష్ట్రం సాధించబడిందని అన్నారు. సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా 10 సంవత్సరాలు అభివృద్ధి సాగిందని కానీ ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ ని కలిసిన సామ రుపేష్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన లిప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ నిలి యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పెనుగంగా భవన్ లో షబ్బీర్ అలీని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డిని ఆయన అభినందిస్తూ ప్రతి నాయకులు కార్యకర్త పదవుల కోసమే కాకుండా పార్టీ కోసం కృతనిశ్చయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఇందులో ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ తదితరులు ఉన్నారు.



# ఆలయ అభివృద్ధి కృషివరులకు సన్మానం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో సోమవారము ఆలయ చైర్మన్ ఓరుగంటి తిరుపతి ఆధ్వర్యంలోఆలయ నిర్మాణానికి అభివృద్ధికి కృషి చేసిన డాక్టర్ చింతోజు రాజారాం, తిరుపతయ్య చారి, రుద్రోజు రమేష్ లతో పాటు పలువురికి ఆత్మీయ సన్మానం జరిపారు.



# జర్నలిస్ట్ కాలని ఏర్పాటు చేస్తాం: షబ్బీర్ అలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్

తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండు నాడు జిల్లా కలెక్టర్ ఆఫీసు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు , జిల్లా ఇంచార్జి షబ్బీర్ అలీ తెలిపారు, ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు అందరికీ ఇంటి భూమి పత్రాలను అందిస్తామని , విలేకరులు సమాజ అభ్యున్నతికి కృషీ చేస్తున్నారని , జర్నలిస్ట్ కాలని ఏర్పాటు చేస్తాం అని తెలిపారు



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో బీరయ్య, ఎస్సై సిహెచ్ గణేష్, ఈఓ రమేష్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఎఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింహులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు, ఆయా కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏల్లా బాల్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా డీజేలు అమర్చి, టపాకాయలు కాల్చారు. స్వీట్లు పంచారు. హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మార్కెట్ లో కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ, అనంతరం తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ద్వారానే వచ్చిందని సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ 14 వందల మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలను చూసి చలించి పోయిన సోనియా గాంధీ ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా కూడా మనకు తెలంగాణ ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. కాక వెంకట స్వామి తెలంగాణ కోసం పోరాటం చేసి తుపాకీ తూటా తగిలిన కూడా లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన గొప్ప నాయకుడు అని వారి తనయుడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి సైతం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముందు వరుసలో ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం సోనియాగాంధీ వద్దకు పదే పదే వెళ్ళి మా నాయకులు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఆత్మ బలిదానాలను చూసి చలించి పోయి కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిన తెలంగాణ ఇచ్చిందని అన్నారు. తెలంగాణ మేము సాధించామని చెప్పుకునే వారిని వారి విజ్ఞత కే వదిలేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జమీల్, నాయకులు కనకం రాజు, గుడ్ల రమేష్, సంగి సదానందం, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, ఉపాధ్యక్షుడు ఎండి పాషా, ఉదయ్, మంద తిరుమల్, కిరణ్, నర్సోజి, మహంత్ అర్జున్, చోటే మియా, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, మాంత్ రవి, తూముల శ్రీనివాస్, రాజేష్, పున్నం, బీరం శ్రీనివాస్, సురేందర్, తిరుపతి, పోచంపల్లి లక్ష్మి, దరి పెల్లి స్వరూప, బత్తుల సరిత, సమత శ్రీలత రెడ్డి, ఐలయ్య, సాగర్, సారంగం, రేగుల శ్రీనివాస్, మంతెన భూమయ్య, వజీర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి పుష్ప నగేష్ మాజీ కార్పొరేటర్ అంజయ్య జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ పరమేష్ యాదవ్ ఐలేష్ యాదవ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ సరఫరాలో అంతరాయం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ సబ్ స్టేషన్ పరిధిలోని ఏజీఎల్ పీడర్లకు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఏఈ కిషన్ తెలిపారు. బాల్కొండ 33/11 కె.వి సబ్ స్టేషన్లో మరమ్మతుల నేపథ్యంలో బాల్కొండ, కిసాన్ నగర్ గ్రామాలలో మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు వ్యవసాయ ఫిడర్లకు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలో సోమవారము తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఆయన, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన సందేశాన్ని వినిపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆద్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం %-% రైతన్నకు నేస్తం( యథా బీజం %-% తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన వితనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. లిశకటాల ప్రదర్శనలిరవాణా శాఖ, ఆర్టీసీ ఆద్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. ఆయా శాఖల ఆద్వర్యంలో అందించే సేవలు, పథకాలపై వివరించారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపరెడ్డి వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల హెల్త్ బుల్లెట్ విడుదల చేసిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

తిప్పాపూర్ లోని గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న మరో 3 కోడెలు మరణించాయని, 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదట 8 కోడెలు మరణించగా జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై 5 వెటర్నరీ డాక్టర్లతో కూడిన 12 మంది వైద్య బృందం ఏర్పాటు చేసి గోశాలలోని పశువులను పరిశీలించడం జరిగింది. రెండవ రోజు అనారోగ్య కారణంతో మరో 5 కోడెలు మరణించాయి. అనారోగ్యం పాలైన 20 పశువులను ప్రత్యేకంగా చికిత్స అందించి వాటిలో 16 పశువుల ప్రాణాలు రక్షించామని, రెండవ రోజు మరో 4 కోడెలు మరణించాయని అన్నారు. ఆదివారం సాయంత్రం నుండి సోమవారం వరకు మరో 3 కోడెలు మరణించాయని, గోశాలలో ఉన్న 1300 పశువులలో మరో 4 కోడెలు అనారోగ్యం పాలయ్యాయని, ప్రస్తుతం మొత్తం 16 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని, వీటిలో 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని, వీటిని బ్రతికించేందుకు వెటర్నరీ డాక్టర్లు తీవ్రంగా కృషి చేస్తున్నారని, అవసరమైన ఫ్లుయిడ్స్, మందులు అందిస్తున్నారని, వైద్యులు అందించే చికిత్సకు ఆ కోడెలు స్పందించడం లేదని తెలిపారు.

గోశాలలో మొత్తం 20 కోడెలు అనారోగ్య పరిస్థితులతో మరణించాయని, ప్రస్తుతం 16 కోడెల అనారోగ్యంతో ఉన్నాయని, 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారని, మిగిలిన కోడెలు ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. పచ్చగడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, నేటి నుంచి రెగ్యులర్ గా రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను రాజన్న స్వామి భక్తులు నమ్మవద్దని, కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పేర్కొన్నారు.



# విదేశీ విద్యకు ఉపకార వేతనాలు: ఎంఏ భారతి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

విదేశీ విద్య చదువాలనుకునే మైనారిటీ విద్యార్థులు చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా విదేశీ అనగా యూఎస్ఏ/ యూకే / ఆస్ట్రేలియా / కెనడా / సింగపూర్ / జర్మనీ / దక్షిణ కొరియా / జపాన్ / ఫ్రాన్స్ మరియు న్యూజిలాండ్) విశ్వవిద్యాలయాల్లో పీజీ, డాక్టరేట్ కోర్సుల విద్యను అభ్యసిస్తూ ఉపకార వేతనం పొందడం కోసం అర్హత ఉన్న మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి ఎంఏ భారతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది 1 జనవరి -2025 నుండి 31 జూలై -2025 (స్ప్రింగ్ సీజన్ 2025) లో విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు %షష్.వశ్రీఖఅస్త్రుఖఖవజూఖంం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో తేది:01-06-2025 నుండి 30-062025 సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని భారతి కోరారు. ఇతర వివరాలకు 99499 10328 లకు సంప్రదించాలని సూచించారు.

# సంఘం నిర్ణయించినధరకే బోరు బావులు తవ్వాలి: బోర్వెల్ సంఘం ప్రకటన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**


సిరిసిల్ల డివిజన్ బోర్వెల్ ఏజెంట్లు, బోర్ బండి యాజమానులు, బోర్ వెల్ సంఘము నిర్ణయించిన ప్రకారము పీటుకు 65 నుండి 70 రూపాయల ధరతో బోరుబావులు తవ్వాలని నిర్ణయించడం జరిగిందని సోమవారం నుంచే అమలు చేస్తున్నట్లుగా డివిజన్ సంఘం అధ్యక్షులు కుంట రవి, మండలాల అధ్యక్షులు వాన రాశి, బోనాల రాకు, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొంతమంది ఇష్టారాజ్యంగా తక్కువ ధరతో బోరుబావులు తవ్వడం వల్ల నష్టాలు చేకూరి, మనుగడ కష్టమవుతుందని అన్నారు. తక్కువ ధరతో బోర్ వెల్ వేసే వారి బండ్లను నిలుపుదల చేస్తామని అన్నారు.



# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

మండల పరిధిలోని ఆనంపల్లి గ్రామంలో సోమవారం నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి అనంతరం నూతన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే నేడు ఆనంపల్లి గ్రామంలో వికలాంగుడైన, ఒక నిరుపేదైన శివప్పకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య,ఎంపిఓ విజయలక్ష్మి,మండల అధ్యక్షుడురాజప్ప గౌడ, యువజన అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె సురేష్, సంతోష్ పాటిల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ జావిద్, నాయకులు కుందరపు శీను, మహమ్మద్ యునుస్, సంతోష్ గౌడ్, సయ్యద్ రియాజ్ అలీ, పద్మారావు, ఆరెపల్లి గంగాధర్, సయ్యద్ మజార్, పురుషోత్తం, గోపు ఉషన్న, మహమ్మద్ అన్వర్, నవీన్ కుమార్, వివేక్, విక్కీ, సాయన్న, సయ్యద్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ చందన ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు, విద్యార్థులను తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# అమరచింతలో రెపరెపలాడిన జాతీయ జెండా

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భ దినోత్సవం సందర్భంగా అమరచింత మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ దగ్గర బి.సురేష్, మండల వ్యవసాయ కార్యాలయం దగ్గర ఏవో అరవింద్, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీడీవో చెన్నమ్మ, మున్సిపల్ కార్యాలయం దగ్గర కమిషనర్ రవిబాబు, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగ ఫలితంగా స్వరాష్ట్రను సాధించుకున్నామని అన్నారు. అనంతరం స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా**

అమరచింత మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండాను బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్ ఎగరవేశారు, బిఆర్ఎస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ ఎగరవేశారు. అనంతరం గాయకుడు డి.సి.రాజశేఖర్ అమరులను తలుచుకుంటు పోరు తెలంగాణ ఒరిగేటి ఓ వీరులారా నీ పేరు, పేరున నా వందనాలు మీకు త్యాగదనులారా అంటూ పాట పాడి అందరినీ ఆకట్టుకున్నాడు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్.ఏ రాజు, రమేష్ ముదిరాజ్, నర్సిములు గౌడ్, భూషణం గౌడ్, అబ్రహం మాట్లాడుతూ గత పది ఏండ్ల బి ఆర్ ఎస్ హయాంలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేరన్నారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చారాని అన్నారు అందులో 6 గ్యారెంటీలను కూడా సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి పనులు గడప దాటలేదా అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కేజీ జయసింహా రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్. గోపాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ ఎం. చిన్న వెంకటరెడ్డి, మాజీ వార్డు మెంబర్ క్యామ సుజెందర్, పట్టణ కార్యదర్శి ఎస్. బాలరాజు,శంశీర్, కాలం పాష, పెద్ద బాలరాజు, జింక రవి, డి. సి. పురుషోత్తం, ఎర్ర సత్యనారాయణ, తిరుమల జగన్నాథం, తోకలి చిన్న నరసింహ, తోకల రమేష్, పెద్ద బాలరాజ్, ఎస్ ఎస్ జాన్, ఎస్ జె రాజు, కే.విజయ్ కుమార్ లామినేషన్, శ్రీను, కె.చిన్న కురుమన్న, తోకల నారాయణ, హోటల్ రాజేష్, షన్వాజ్ ఖాన్, కోరి శ్రీనువాసులు, డ్రైవర్ శ్రీను, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీరాం శివ యాదవ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు



# గ్రంథాలయల ఆవశ్యకతను గుర్తించాలి

## పాఠశాల్లలో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

## స్కూలుకో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**నిజామాబాద్,,జూన్2(సమయజ్యోతి):**

సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాక రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. పిల్లల్లో సృజనాత్మకతను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకు పుస్తక పఠనం అవసరం. ఇది గ్రంథాలయాలతోనే సాధ్యం. అయితే ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది. ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదువేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు. ఇప్పుడు గ్రంధాలయ ఉద్యమం మరోమారు చేయాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.

# విద్యారంగ బడ్జెట్ పెరగాలి

## అప్పడే విద్యారంగ అభివృద్ధి సాధ్యం

**న్యూఢిల్లీ,,జూన్2(సమయజ్యోతి):**

కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్రం విద్యారంగానికి తన బడ్జెట్‌లో అత్యధికంగా 25శాతం నిధులను కేటాయించగా వెనుకబడిన రాష్ట్రంగా చెప్పుకొనే బీహార్ తన బడ్జెట్‌లో విద్యకు 19శాతం నిధుల్ని కేటాయించింది. చివరకు జార్ఖండ్ కూడా తన బడ్జెట్‌లో 16శాతం నిధుల్ని కేటాయించింది. ఒక్క తెలంగాణ మినహా దాదాపుగా అన్ని రాష్ట్రాలు విద్యారంగానికి తమ బడ్జెట్‌లలో 10శాతం నుంచి 16శాతం నిధులు కేటాయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీఆర్‌ఎస్ ఇండియా అనే సంస్థ రూపొందించిన 'స్టేట్ ఆఫ్ స్టేట్ ఫైనాన్సెస్' రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు అనే నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయి. 2014-15 బ్జడెట్‌లో 10.89శాతం నిధులను కేటాయించిన 2021-22లో రాష్ట్ర బ్జడెట్ పరిమాణం రూ.2 లక్షల 30 వేల కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించినది రూ.15,608 కోట్లు (6.78శాతం). తెలంగాణలో అక్షరాస్యత రేటు 71.08 శాతం. దేశంలో అక్షరాస్యత సగటు రేటు 77.7శాతం. అక్షరాస్యతలో దేశంలో తెలంగాణది 24వ స్థానం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 281 బీసీ గురుకులాలు; 192 మైనార్టీ గురుకులాలు ఉండగా వీటిల్లో ఒక్కదానికి కూడా సొంత బిల్డింగ్ లేదు. 268 ఎస్సీ గురుకులాలు ఉండగా అందులో 150 ఇప్పటికీ కిరాయి భవనాల్లో ఉన్నాయి. 180 ఎస్టీ గురుకులాలు ఉండగా అందులో 30 ఇంకా అద్దె భవనాల్లో ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లు 1700కు పైగా ఉండగా అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ భవనాల్లో అత్యధికం శిథిలావస్థకు చేరాయి. స్టూడెంట్ల సంఖ్యకు సరిపడా డార్మెటరీలు, డైనింగ్ హాల్స్, వాష్‌రూములు లేవు. బాత్‌రూములకు రోజూ నీరు రాదు. దాంతో 3, 4 రోజులకొకసారి మాత్రమే స్టూడెంట్లు స్నానం చేయగలుగుతున్నారు.తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అని ప్రకటించిన సిఎం రేవంత్ ముందుగా ఉన్న సంక్షేమ స్కూళ్లను పటిష్టం చేయాల్సి ఉంది.

# దేశవిదేశాల్లో తెలంగాణ వేడుకలు

## అసెంబ్లీలో జెండా ఆవిష్కరించిన స్పీకర్

**హైదరాబాద్,జూన్2(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మండలి ఆవరణలో జాతీయ పతాకాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, కోదండరాం తదితరులు పాల్గొన్నారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇకపోతే దేశవిదేశాల్లోనూ తెలంగాణ అవరతరణ వేడులు వైభవంగా జరిపారు. పలు దేశాల్లో ఎన్నారైలు వేడుకలు నిర్వహించారు. న్యూజిలాండ్ దేశంలోని ఆక్లాండ్‌లో ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్రావతరణ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూజిలాండ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో తెలంగాణ కుటు-ంబాల వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇండియన్ కాన్సులేట్ జనరల్ మోహన్‌కుమార్ సేథి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రవాస తెలంగాణ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అమర వీరుల కుటుంబాలకు నివాళులర్పించిన అనంతరం వేడుకలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ విశిష్టత, కళలు, సంప్రదాయాలు తదితర అంశాలపై ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. న్యూజిలాండ్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు కోదూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు- దేశంలో జరిగిన చారిత్రాత్మక సంఘటనల్లో ఒకటన్నారు. న్యూజిలాండ్ ప్రభుత్వం ప్రవాస తెలంగాణ వాసులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తోందని, వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చి సహకరిస్తోందని తెలిపారు.

# ఉద్యమ వీరుకలు కోటి పురస్కారం

## పాశం యాదగగిరి తదితరులకు అందచేత

**హైదరాబాద్,జూన్2(సమయజ్యోతి):**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటు-ంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

# గన్పార్క్ వద్ద సిఎం రేవంత్ నివాళి

## ముఖ్య అతిథిగా జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ

**హైదరాబాద్,జూన్2(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణదినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ-, 11 మంది కి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్ కు కాళోజీ పురస్కారం అందించారు.



# తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

తెలంగాణ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని జక్రాన్ పల్లి గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకి పూలవేసి, జై తెలంగాణ నినాదాలు చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలందరూ రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో జిపి సెక్రెటరీ గంగాధర్, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, నాయకులు చంద్రకళ, బాలకిషన్, సొప్పరి వినోద్, అర్గుల్ సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, నాయకులు గడ్డం గంగారెడ్డి, వసంతరావు, గన్న లక్ష్మణ్, మైనారిటీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, నట తిరుపతి, జలన్ గాంధీ, మాడవేరి శంకర్, జితేందర్ నాయక్ పాల్గొన్నారు



# రాహుల్‌పై లేనిపోని విమర్శలు

## దేశభద్రతపై బిజెపి తీరు దారుణం-మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్,జూన్2(సమయజ్యోతి):**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వాన్ని పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు- దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దేశంలో ఇటు-వంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోం అంటూ హెచ్చరించారు. తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు.




వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

# కార్యకర్త కుమారుడి వివాహానికి ఎంపీ డి.కె అరుణమ్మ రాక

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణానికి చెందిన మాజీ వార్డు మెంబర్ బిజెపి మాజీ అధ్యక్షుడు క్యామ భాస్కర్, క్యామ జ్యోతి దంపతుల ఏకైక కుమారుడు డాక్టర్ క్యామ నంద కిషోర్, డా.పర్ణిక ప్రత్యూషల వివాహం, ఈనెల 5న గురువారం ఉదయం 7.55 నిముషాలకు మహబూబ్ నగర్ అన్నపూర్ణ గార్డెన్ లో జరుగు వివాహ వేడుకల్లో ఎంపీ డి. కె. అరుణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని మాజీ ఎంపీటిసి మెర్వ రాజు తెలిపారు. ఎంపీ అరుణ పై అభిమానంతో క్యామ భాస్కర్ కూమరుని పెళ్ళి పత్రికలపై డి. కె. అరుణమ్మ ఫొటోను ముద్రించి అభిమానాన్ని చాటుకున్నారు.



# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,జూన్2(సమయజ్యోతి):**

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్–2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు… ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా… ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు– మహిళా శక్తి క్యాంటీ–న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ–పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీ లకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు–చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు– పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు–రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టు–బడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటు–ంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు– సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి–2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అన్నారు. యువతే మన భవిష్యత్తు… అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టు–బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు– చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం అని వివరించారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు–న్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. రిజర్వేషన్లు పెంచి బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నదే ప్రజా ప్రభుత్వ విధానం. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించింది. బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. దానికి అనుగుణంగా బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ, శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించు కున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు–కుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరపాలని నిర్ణయించాం అని అన్నారు. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. ఎంపిక చేసిన కొంతమందికి తొలి దశలో లక్ష రూపాయలు చెల్లించాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.53కోట్ల 64లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్నబియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇది విప్లవాత్మక మార్పు. ఖమ్మం జిల్లా సారపాకలో స్వయంగా నేను సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేశా. ఆ రోజు వారి కళ్లలో చూసిన ఆనందం నా గుండెల్లో ఎప్పటికీ నిలిపోతుంది. పెట్టు–బడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటి వరకు రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు అని వివరించారు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు వెల్లడించారు. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నాం. బాపుఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ–, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు– చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు–చేశాం.

రాష్ట్రంలో మౌళిక సదుపాయాల్లో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ. 18వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం.రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించ బోతున్నామని అన్నారు. రీజనల్ రైల్‌తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం అని సిఎం వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్‌వన్‌గా నిలిచింది. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి దుబాయ్‌లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇది మనకు ఎంతో గర్వకారణం. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలుస్తున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు–న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ–లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ–ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి లో టీఎస్‌టీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి ఘన స్వాగతం

**కామారెడ్డి, జూన్ 2, 2025:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (టీఎస్‌టీడీసీ) చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చైర్మన్ రమేష్ రెడ్డిని సాంప్రదాయ రీతిలో కండువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, ఐరేని సందీప్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, పెన్సిల్ శ్రీకాంత్, కళ్లెం సత్యం కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరేసిన కాటా సునీత రాజు గౌడ్

**అమీన్పూర్/ సమయజ్యోతి**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బి ఆర్ ఎస్ కార్యలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జండా ఎగరవేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాటా సునీత రాజు గౌడ్. ఈ సందర్భంగా సునీత రాజు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు మహోన్నత ఉద్యమాన్ని నడిపి సాధించిపెట్టిన తెలంగాణ రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్ది,అభివృద్ధి చేశారు అన్నారు.గత ప్రభుత్వం లో కాళేశ్వరం ప్రాజెక్టు, యాదాద్రి పుణ్యక్షేత్రం,125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం, సచివాలయం, పోలీసు కమాండ్ కంట్రోల్,అమరవీరుల స్మృతి కేంద్రం వంటి అద్భుతమైన నిర్మాణాలు జరిగాయని పేర్కొన్నారు.

అలాగే, కేసీఆర్ సుపరిపాలనలో విద్యుత్,తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.దండుగ అనుకున్న వ్యవసాయాన్ని పండుగ చేసి ఆచరణలో నిరూపించి తెలంగాణను దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దిన మహనీయులు కేసీఆర్ అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాట సునీత రాజు గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు యూసుఫ్, ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, సాయి, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అమరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన

## - రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూరు సమయజ్యోతి**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్.ఎం,డీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులు, ఉద్యమకారుల అమరత్వంతో సిద్ధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినాన అమరులైన పోరాట యోధులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని అప్రజాస్వామికవాదుల చేతుల్లో పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టి నియంతృత్వాన్ని పారద్రోలిన తెలంగాణ ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్లాలని, ప్రజల ఆశలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, అలువాల కోటి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, పోలు రాము,రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,తమ్మనవేణి రమేశ్ యాదవ్, అట్ల అనిల్, ఓదెలు, శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, వంగల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

**6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారింది**

**అప్పులు కూడా పుట్టని దుస్థితి తీసుకొచ్చారు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి**

**తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్**

కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి

కరీంనగర్: తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలుసహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణను దిగజార్చారని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

"తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం"అని





విమర్శించారు.

"లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్ధుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా...ఇంకా కాంగ్రెస్ భాషలోనే చెప్పాలంటే 'గాడిద గుడ్డు' మాత్రమే సాధించింది"అని ఎద్దేవా చేశారు

# ఉత్కృష్ట సేవా పతకాలు - 2020 ప్రదానం

కరీంనగర్ సమయజ్యోతి

లికరీంనగర్ జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి "ఉత్కృష్ట సేవా పతక్ - 2020" మరియు "అతి-ఉత్కృష్ట సేవా పతక్ - 2020" లు ప్రదానం చేయబడ్డాయి. ఈ పతకాలు వారి అంకితభావం, నిబద్ధత మరియు విశిష్ట సేవలకు గుర్తింపుగా ఇవ్వబడ్డాయి.

**ఉత్కృష్ట సేవా పతక్ - 2020 గ్రహీతలు:**

1. ఏ.సి.పి. జి.విజయ్ కుమార్ , సీ.సీ.ఆర్.బి కరీంనగర్. 2. హెచ్.సి. జి.సద చారి 2765, ఉమెన్ పి.ఎస్. 3. హెచ్.సి.882 , కె.వెంకట రమణారెడ్డి , మానకొండూరు. 4. ఏ.ఆర్.హెచ్.సి.2854 ఎ.సంపత్ కుమార్, సి.ఏ.ఆర్., కరీంనగర్. 5. ఏ.ఆర్.హెచ్.సి. 3015 ఎస్.రామకృష్ణ , సి.ఏ.ఆర్., కరీంనగర్. 6. హెచ్.సి. 2903, మొగిలి మల్లయ్య కరీంనగర్. %××% టౌన్ పి.ఎస్. 7. పి.సి. 3001,ఎన్.రాజ్ కిరణ్ సీ.సీ.ఆర్.బి కరీంనగర్. 8. పి.సి.2080, పి.రవీందర్, ట్రాఫిక్ కరీంనగర్. 9. పి.సి. 1469 ఎం.శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్. కరీంనగర్. 10. పి.సి. 1055, మహ్మద్.మొబిన్ ఖాన్ , సి.ఎస్.బి., కరీంనగర్.

**అతి ఉత్కృష్ట సేవా పతకాలు - 2020 గాను**

1. ఏ.ఎస్.ఐ. 487 , ఎం.జయ రాములు (పదవీ విరమణ)కె.ఎన్.ఆర్. ట్రాఫిక్, 2 . ఏ.ఆర్.ఎస్.ఐ. ఎస్.లక్ష్మీనారాయణ సి.ఏ.ఆర్., కరీంనగర్, 3. ఏ.ఆర్.ఎస్.ఐ. ఎం.ఎ.కబీరుద్దీన్, సి.ఏ.ఆర్., కరీంనగర్ 4 ఏ.ఆర్.హెచ్.సి. 306 జి.మల్లారెడ్డి సి.ఏ.ఆర్., కరీంనగర్ 5 హెచ్.సి. 699, సి.హెచ్.భాస్కర్ రెడ్డి కరీంనగర్ %××% (టౌన్), 6 హెచ్.సి. 486 , బి.లక్ష్మా రెడ్డి (పదవీ విరమణ) ఇల్లందకుంట పి.ఎస్. 7 హెచ్.సి. 2246 , ఎ.దేవేందర్, పి.ఎస్. గన్నేరువరం 8 హెచ్.సి. 746 , పి.రవీందర్ రెడ్డి (పదవీ విరమణ) కె.ఎన్.ఆర్. %××% టౌన్, 9 హెచ్.సి. 855, వి.లింగా రెడ్డి (పదవీ విరమణ) డబ్ల్యూ.పి.ఎస్. కె.ఎన్.ఆర్. 10 హెచ్.సి. 1617 అగ్గాది శేఖర్ (2024) గంగాధర పోలీసు స్టేషన్, 11 పి.సి. 817 బి.రవీందర్, టాస్క్ ఫోర్స్.

# అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

చండూరు జూన్ 2 (సమయజ్యోతి):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ పోరాటయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎందరో విద్యార్థి అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ నాడు దొరల పాలనలో, నేడు వేర్పాటు వాదుల పాలనలో నిరాదారణకు గురైందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సబ్బండ వర్ణాల సామాజిక తెలంగాణ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని అన్నారు. పదేండ్ల బి ఆర్ ఎస్ పాలనలో, నేటి కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, దేశంలో రాష్ట్రం లో ఒకే ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణ లో అధికారం బిజెపి దేనని దానిని ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి, పేర్ల గణేష్, సామ వెంకట్ రెడ్డి, మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, మున్సిపల్ నాయకులు దోటి శివ, కారింగు విజయ్, సామ రఘుమారెడ్డి, మంచుకొండ సాగర్, గండు శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, గన్నవరం నాగరాజు, కారింగు రాజు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**లింగాల ఎస్ఐ వెంకటేశ్వర్ వ్యవసాయ అధికారి అనిల్**

నాగర్ కర్నూల్ , మే 02, సమయజ్యోతి

లింగాల మండల పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ షాపులు మరియు సీడ్స్ షాపులను లింగాల ఎస్ఐ వెంకటేశ్వర్ అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్ తనిఖీ చేసినారు. రైతన్నలు అహర్నిశలు కష్టపడి దేశ ప్రజల ఆఖలి తీర్చేవారు. అట్టి రైతన్నలకు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడును. ఎవరైనా వారి స్వలాభాల కోసం నకిలీ విత్తనాలు అమ్మిన లేదా ఎక్స్పైర్ డేట్ అయిపోయిన విత్తనాలు లేదా ఎక్స్పైర్ డేట్ అయిపోయిన మందులు అమ్మేతే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. నకిలీ విత్తనాల అమ్మడం వలన పంట దిగుబడులు రాక ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయినారు. ఇప్పటినుంచి ఎలాంటి అని వారియఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు



# నేటి నుండి 13 వరకు భూభారతి పై రెవిన్యూ సదస్సులు - తాహశీల్దార్ నాగరాజు

బయ్యారం,సమయజ్యోతి,జూన్ 2.



భూభారతిపై తెలంగాణ రాష్ట్రం రైతుల కోసం కొత్త చట్టాన్ని అమలుపరిచేందుకు మండలంలో నేటి నుండి 13 వరకు రెవిన్యూ సదస్సులు 17 రెవిన్యూ గ్రామ పరిధిలలో నిర్వహించడం జరుగుతుందని మండల తాహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా 3వ తేదిన గురిమెళ్ళ ,వెంకటాపురం. 4న,గౌరారం ,కొమరారం. 5న,మెట్ల తిమ్మాపురం,కంబాల పల్లి. 6న, రామచంద్రపురం,లింగగిరి. 9న, జగత్రావు పేట, కొత్తపేట. 10న,గంధంపల్లి ఉప్పలపాడు. 11న,ఇర్సులాలాపురం సింగారం. 12న,13న,బయ్యారం,ధర్మాపురం. 13న,కాచనపల్లి పరిధిలో ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు సమావేశాలను నిర్వహించనున్నట్లు ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.

# కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

సమయజ్యోతి వలిగొండ మండలం జూన్ 02

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల బలిదానంతో ఏర్పాటును తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి విద్యా ఉద్యోగ ఉపాధి కల్పనకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంప్రాధాన్యతనిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతియ్య, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, మాజీ సర్పంచ్ ఉపేందర్ బోస్, మాజీ ఉప సర్పంచ్ బత్తిని సహదేవ్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, బత్తిని లింగయ్య, నరేందర్ రెడ్డి, కొండూరు భాస్కర్, ఐటిపాముల పుష్ప, కొండూరు సాయి, కీర్తి రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# లింగాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

నాగర్ కర్నూల్ , మే 02, సమయజ్యోతి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12వ వసంతాలు పూర్తి చేసుకొని 13 వ సం రం లో అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం లింగాల మండల కేంద్రము లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా స్థానిక పోలీసు స్టేషను లో ఎస్ ఐ వెంకటేశ్ గౌడ్. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ చంద్రశేఖర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఎం ఈ ఓ బషీర్ అహ్మద్. గ్రామ పంచయతీ దగ్గర సెక్రటరి రామకృష్ణ. ఐకేపీ కార్యాలయము దగ్గర అధ్యక్షురాలు సరస్వతి. పి ఎ సి ఎస్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ జంబు ల హనుమత్ రెడ్డి. వ్యవసాయ కార్యాలయం ఆవరణలో ఏ ఓ అనిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుభా కాంక్షలు తెలిపారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజల ఆకాంక్షలు కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తహశీల్దారు పాండు,డిప్యూటీ తహశీల్దార్ క్రష్ణాజి. ఏ అర్ ఐ అనిల్ కుమార్. ఎంపీడీవో చంద్రశేఖర్, పి ఏ సి ఎస్ చైర్మన్ జంబు ల హనుమంత్ రెడ్డి, ,సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ. హైమవతి సతీష్ ఎంపీడీవో చంద్రశేఖర్. ఏ ఓ అనిల్, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య. తో పాటు గ్రామ మహిళా నాయకులు ఇందిరమ్మ . విజయ లక్షమి.అధికారులు తది తరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ

సమయజ్యోతి వలిగొండ మండలం జూన్ 02

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎమ్మార్వో ఆఫీసులో డి దశరథ, ఎంపీడీవో ఆఫీసులో స్పెషల్ ఆఫీసర్ జగన్నాథరావు సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి , ఆర్ఐ నగేష్ ,సీనియర్ అసిస్టెంట్ మనోహర్ ,జూనియర్ అసిస్టెంట్ శివాజీ సిబ్బంది పాల్గొన్నారు.





# ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

## దోపిడీ సాగుతున్నా పట్టించుకోని వైనం

**విజయవాడ,జూన్2(సమయజ్యోతి):**

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఏటా హామీలు తప్ప నియత్రణ జరగడం లేదు. దోపిడా సాగుతున్నా పట్టించుకోని వైనం కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందలేదు. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తామంటూ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12న తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఇటీవలే ప్రకటించారు. దాని కోసం చాలా మంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే సర్కార్ తోడ్పాటుతోనే పిల్లలను చదివించే అవకాశం కలుగుతుంది. ఒక్కో జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు లక్ష మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ లక్షల్లో ఫీజులుకట్టాల్సి ఉంది. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూని ఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ ఫీజులను ఎలాగూ నియంత్రించ లేకపోతున్నారు. అందుకే ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురు చూస్తున్నారు. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యోగులకు పెనుభారంగానే మారుతోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయా నికి వెళ్లే వారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో చదువు ఖరీదైనదిగా మారింది. గడిచిన దశాబ్ద కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజులను రెడీ చేసుకోవాల్సిందే. వారికి కనీసం సామాజిక బాధ్యత లేకుండా దోపిడీకి గురి చేస్తున్నారు. ఎల్‌కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు జీవితంలో స్థిర పడాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు-, కార్పొరేట్‌కు ధారబోస్తున్నారు. ప్రభుత్వం ఫీజలు నియంత్రించాలని కోరుతున్నా పాలకులు పట్టంచుకోవడం లేదు.

# తెలంగాణ..కోటి రతనాల వీణ

## శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతి,జూన్2(సమయజ్యోతి):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ అన్నారు. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు- దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.



# యోగా మన ఘన వారసత్వ సంపద

## యోగాంధ్రలో రోజుకో కార్యక్రమం

## ప్రతి ఒక్కరినీ భాగస్వాములనే చేసే లక్ష్యం

## ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జూన్2(సమయజ్యోతి):**

యోగా మన ఘన వారసత్వ సంపద అని.. శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతిఒక్కరూ తమ రోజువారీ టైమ్‌టేబుల్‌లో మొదటి అంశంగా చేసుకోవాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా రోజూ ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం చేపట్టి చైతన్యం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలను అభ్యసిస్తున్నారని తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏటా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని, ఇది దేశానికే గర్వకారణమన్నారు. రాష్ట్రం నలుమూలలకూ యోగా విశిష్టతను చేరువచేసేందుకు ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో రోజూభాగస్వామ్యం కావడం ఆనందం కలిగిస్తోందన్నారు. మన ఆరోగ్య సంరక్షణకు రోజూ ఉదయం సూర్య నమస్కారాలు ఎలాగైతే చేస్తామో యోగాలో అది ఒక భాగమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదే విధంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొదటిగా గాంధీ హిల్‌పై నిర్వహించామని, ఇదేవిధంగా ఆదివారం పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. మనం చేసే ప్రతి పనిద్వారా మంచి ఫలితాలు రావడానికి, ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగా ఉపయోగపడుతుందని అన్నారు. జూన్ 21 నాటికి మన జిల్లాలో కొత్తగా పది లక్షల మందికి యోగాను నేర్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయుష్ డిపార్టుమెంట్ 45 నిమిషాల కామన్‌యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాను ప్రతి వర్గానికీ చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని.. ఇందుకు ప్రతిరోజు ఒక థీమ్ పెట్టుకొని యోగా అవగాహన, అభ్యసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ప్రతిఒక్కరూ యోగాను ప్రాక్టీస్ చేసి, మరో పదిమందితో ప్రాక్టీస్ చేయించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.



# రాష్ట్రంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

## 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

**అమరావతి,జూన్2(సమయజ్యోతి):**

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ఎ÷-లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ- గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవం

## శుభాకాంక్షల తెలిపిన రాష్ట్రపతి,ప్రధాని-అమిత్ షా, చంద్రబాబు

**న్యూఢిల్లీ,జూన్2(సమయజ్యోతి):**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

# టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

## సత్యనారాయణపురం మోడల్ స్టేషన్ ప్రారంభం

## సర్వ హంగులతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు-హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విజయవాడ,జూన్2(సమయజ్యోతి):**

టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ అని, శాంతిభద్రతల పరిరక్షణలో తాము భాగస్వాములవుతామని ముందుకు వస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని అభినందించారు. విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ను సోమవారం మంత్రి అనిత ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ... ఇవాళ రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని అన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది.. కానీ ఈ పోలీస్ స్టేషన్ కు వస్తే కార్పొరేట్ ఆఫీస్ కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని చెప్పారు. ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ.2.50 కోట్లతో అద్భుతంగా కట్టారని ప్రశంసించారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదేనన్నారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఏడాది కాలంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో.. ముఖ్యంగా సత్యనారాయణపురం పీఎస్ పరిధిలో రైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని గుర్తు చేశారు. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ 10 కెమెరాలు.. రౌడీషీటర్లు ప్రతి ఆదివారం సంతకం చేయాలని, వారు వచ్చారా లేదా అని గుర్తించడానికి ఫేస్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు చేశామని మంత్రి అనిత వెల్లడించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. సుజనా చౌదరి నియోజవకర్గంలోనూ అన్ని ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు- చేయడానికి సిద్ధమయ్యారని తెలిపారు. తాళం వేసిన ఇళ్లను గుర్తించి కెమెరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. దొంగతనాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఏ నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పోలీసులు పట్టు-కోగలుగుతున్నారు అంటే.. ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారానే సాధ్యం అని చెప్పారు. పోలీసులు లేకపోయినా డ్రోన్ రోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఉంటాయన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు- భరోసా ఇవ్వడం ఒకవైపు.. మరోవైపు నేరస్తుల సంఖ్య తగ్గించడం ముఖ్య ఉద్దేశ్యం అని మంత్రి అనిత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని లక్ష్యంగా పెట్టు-కున్నామనీ.. ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకు ఈగల్ టీ-మ్ కీలకంగా పనిచేస్తోందని, ఈ మధ్య కాలంలో గంజాయి సాగు తగ్గిందని వివరించారు. ఒడిశా పోలీసులతో ఈ వారంలో మన డీజీపీ సమావేశం అవుతారనీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడంపై చర్చిస్తారు అని తెలిపారు. జూన్ 21న విశాఖలో నిర్వహించనున్న యోగా డేకి ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారని తెలిపారు. నెల రోజుల పాటు- కార్యక్రమాలు ఏర్పాటు- చేశామన్నారు. తమ పోలీసులు కూడా 5 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ ఏడాది కాలంలో అందరూ గమనిస్తే.. ఎక్కడా హౌస్ అరెస్టులు లేవనీ, పరదాలు కట్టడం లేదనీ, చెట్లు- కొట్టడం లేదనీ, ప్రజలను ఇబ్బంది పెట్టడం లేదనీ తెలిపారు. సిఎం వస్తున్నారని షాపులు మూయడం లేదనీ, మంత్రులు వస్తున్నారని ట్రాఫిక్ ఆపడం లేదనీ అన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారనీ, వారిపై ఎంత ప్రెజర్ ఉన్నా కూడా ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయరని పోలీస్ శాఖ నిరూపించిందని ప్రశంసించారు. పోలీసు, వైద్యులంటే 24 గంటలు పనిచేసే పరిస్థితి అని, అయితే వారికి కూడా సెలవులు ఇచ్చే విషయంలో ఇబ్బంది రాకుండా చూసుకుంటు-న్నామని మంత్రి వంగలపూడి.అనిత చెప్పారు.





# మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్



ఐపీఎల్ 2025 రెండో క్వాలిఫయర్ మ్యాచ్ ఒక థ్రిల్లర్ సినిమా కంటే తక్కువేం కాదు. వర్షం కారణంగా రాత్రి 9.45 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ముగిసింది. పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ చాలా ఉత్కంఠభరితంగా సాగింది. అయితే పంజాబ్ కింగ్స్ ఐదు సార్లు ఛాంపియన్స్ అయిన ముంబై ఇండియన్స్‌ను ఓడించడంలో విజయవంతమైంది. ఈ మ్యాచ్‌లో అత్యధిక స్కోరు సాధించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 400 కంటే ఎక్కువ పరుగులు వచ్చాయి. పంజాబ్ 19 ఓవర్లలో 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. పంజాబ్ కింగ్స్ గెలవడానికి 8 ఓవర్లలో 95 పరుగులు అవసరం. పంజాబ్ ఇన్నింగ్స్‌లోని 13వ ఓవర్‌ను ముంబై ఇండియన్స్ జట్టుకు చెందిన రీస్ టోప్లీ బౌలింగ్ చేశాడు. ఈ ఓవర్ మ్యాచ్ టర్నింగ్ పాయింట్‌గా మారింది. శ్రేయస్ అయ్యర్ ఆ ఓవర్‌లోని రెండు, మూడు, నాల్గవ బంతుల్లో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు బాదాడు. ఈ ఓవర్లో మొత్తం 19 పరుగులు వచ్చాయి. ఇక్కడి నుంచి మ్యాచ్ నెమ్మదిగా పంజాబ్ వైపు మొగ్గు చూపడం ప్రారంభించింది. 4వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన జట్టు కోసం కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రేయస్ అయ్యర్ కీలక పాత్ర పోషించాడు. శ్రేయస్ అయ్యర్ 212.20 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 87 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్‌కు సాటి ఎవరూ లేరు. ముంబై బౌలర్లు అతనితో పోరాడుతూ కనిపించారు.పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ 2025లో ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ ఆర్సీబీతో పంజాబ్ తలపడనుంది. పంజాబ్ కింగ్స్ రెండో సారి ఐపీఎల్ ఫైనల్‌కు చేరుకుంది. 2014లో ముందుగా పంజాబ్ కింగ్స్ ఫైనల్ ఆడింది. అక్కడ పంజాబ్ కేకేఆర్‌పై ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. 2014లోనే పంజాబ్ చివరిసారిగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది.



సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ ఇంటర్నేషనల్ క్రికెట్?కు గుడ్ బై చెప్పాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో సోమవారం ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్న ఈరోజు తనకు బ్యాడ్? డే అని క్లాసెన్ పేర్కొన్నాడు. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం తన కెరీర్?లో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. ఈ జర్నీలో తనకు మద్దతుగా నిలిచిన బోర్డు, టీమ్?మేట్స్, ఫ్యాన్స్?కు థాంక్స్ చెప్పాడు.కాగా, 33ఏళ్ల క్లాసెన్ ఆలస్యంగా అంతర్జాతీయ క్రికెట్?లో ఎంట్రీ ఇచ్చాడు. 2018లో టీమ్‌ఇండియాపై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. కేవలం ఏడేళ్లలోనే కెరీర్?ను ముగించేశాడు. ఇప్పటివరకు క్లాసెన్ 4 టెస్టులు, 60 వన్డే, 58టీ20 మ్యాచ్?ల్లో ఆడాడు. టెస్టుల్లో 104, వన్డేల్లో 2141 పరుగులు, టీ20ల్లో 1000 పరుగులు చేశాడు. వన్డేల్లో 4 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.అంతర్జాతీయ క్రికెట్?లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన క్లాసెన్, ఐపీఎల్?లో తన మార్క్ చూపించాడు. 2018లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ డెబ్యూ ఆడాడు. ఆ తర్వాత సన్?రైజర్స్? హైదరాబాద్? జట్టుకు మారాడు. అతడిని సన్?రైజర్స్? ఫ్రాంచైజీ రూ.23 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. ఆరెంజ్ ఆర్మీలో క్లాసెన్ దూకుడైన ఆటతీరుతో అలరిస్తున్నాడు. 49 మ్యాచ్?ల్లో 169.73 స్ట్రైక్ రేట్?తో 1480 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉండడం విశేషం.మరోవైపు, సోమవారమే ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్?వెల్ కూడా వన్డే ఫార్మాట్?కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియాలో అనౌన్స్? చేశాడు. ఇకపై టీ20, టెస్టుల్లో కొనసాగనున్నట్లు చెప్పాడు. ఒకేరోజు గంటల వ్యవధిలో ఇద్దరు ఆటగాళ్లు రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు. 33ఏళ్లకే రిటైర్మెంట్ ఇవ్వడంతో షాక్?కు గురవుతున్నారు. ఈ సీజన్?లోనూ క్లాసెన్ అద్భుతంగా రాణించాడు. పలు కీలక ఇన్నింగ్స్? ఆడాడు. 13 ఇన్నింగ్స్?ల్లో 172.70 స్ట్రైక్ రేట్?తో 487 పరుగులు చేశాడు. ఇందులో 25 సిక్స్?లు బాదడం విశేషం. ఇంటర్నేషనల్ క్రికెట్?కు గుడ్ బై చెప్పినా, క్లాసెన్ ఐపీఎల్?లో కొనసాగనున్నాడు.

# ఇంటర్నేషనల్ క్రికెట్‌కు హెన్రిచ్ క్లాసెన్ గుడ్ బై!

ఆస్ట్రేలియా స్టార్ ఆల్?రౌండర్, వరల్డ్?కప్ హీరో గ్లెన్ మ్యాక్స్?వెల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. వన్డే ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు తన నిర్ణయాన్ని సోమవారం వెల్లడించాడు. స్వార్థం కోసం ఆడడం తనకు అవసరం లేదన్నాడు. ఇకపై టీ20, టెస్టు ఫార్మాట్?లో కొనసాగుతానని చెప్పాడు. వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్?కప్?కు ప్రిపేర్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు.'2027 వన్డే వరల్డ్‌కప్ గురించి సెలక్టర్లతో మాట్లాడాను. ఆ టోర్నీలో ఆడుతానని అనుకోవడం లేదని చెప్పా. అందుకే నా స్థానంలో ఇంకెవరికైనా అవకాశం ఇవ్వడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని చెప్పాను. ఇప్పట్నుంచి జట్టులో ఉంటేనే, వరల్డ్?కప్? వరకు నిలదొక్కుకోవడానికి సమయం దొరుకుతుంది. నాలో ఆట మిగిలి ఉన్నంతవరకు నేను రిటైర్మెంట్ అయ్యేది లేదని గతంలో చెప్పాను. కానీ, నా స్వార్థం కోసం ఒకటి, రెండు సిరీస్‌లు ఆడలేను. 2027 వన్డే వరల్డ్ కప్ కోసం జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాను' అని మ్యాక్స్?వెల్ వివరించాడు.కాగా, 2012లో మ్యాక్స్?వెల్ అఫ్గానిస్థాన్?పై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. దాదాపు 13ఏళ్లు ఆసీస్ జట్టులో కీలక ప్లేయర్?గా కొనసాగాడు. 2015, 2023 వన్డే వరల్డ్? కప్ నెగ్గిన ఆసీస్ జట్టులో మ్యాక్స్?వెల్ సభ్యుడు. ఇక ఇప్పటివరకు 149 వన్డేల్లో ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. 33.81 సగటుతో 3990 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరోవైపు బౌలింగ్‌లోనూ మ్యాక్స్?వెల్ ఆకట్టుకున్నాడు. ఆఫ్ స్పిన్‌తో 77 వికెట్లు పడగొట్టాడు. ఫీల్డింగ్?లో 91 క్యాచ్‌లు పట్టాడు.ఇక వన్డేల్లో మ్యాక్సీ డబుల్ సెంచరీ సైతం సాధించాడు. 2023 వరల్డ్?కప్?లో అఫ్గాన్?పై ద్విశతకం నమోదు చేశాడు. దీంతో ఛేజింగ్?లో డబుల్ సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా రికార్డ్? సృష్టించాడు.



## రిటైర్మెంట్ ప్రకటించిన గ్లెన్ మ్యాక్స్‌వెల్



## బీసీసీఐ కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా!

బీసీసీఐ అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా వచ్చే నెలలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ మరికొద్ది రోజుల్లో 70వ పడిలోకి అడుగుపెడుతున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం, 70 ఏళ్లు నిండిన వ్యక్తి పదవి నుంచి తప్పుకోవాలి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా సెప్టెంబరులో జరిగే బోర్డు వార్షిక సమావేశం వరకు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారు. తర్వాత ఆయన పూర్తిస్థాయి అధ్యక్షుడిగా పోటీ పడే అవకాశం ఉంది.2022లో సౌరవ్? గంగూలీ స్థానంలో బోర్డు అధ్యక్షుడిగా నియమితులైన బిన్నీ రోజర్, జూలై 19కి 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. ప్రస్తుతం 65 ఏళ్ల శుక్లా బీసీసీఐ వైస్? ప్రెసిడెంట్?గా పనిచేస్తున్నారు. 2020 నుంచి ఆయన ఆ పదవిలోనే కొనసాగుతున్నారు. సెప్టెంబర్?లో జరిగే బోర్డు వార్షిక సమావేశం వరకు క్రియాశీల బీసీసీఐ చీఫ్?గా ఉండనున్నారు.కాగా, రోజర్ బిన్నీ గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ ఎంపీగా విధులు నిర్వర్తించారు. గతంలో ఇండియన్? ప్రీమియర్? లీగ్? (ఐపీఎల్?) ఛైర్మన్?గా పనిచేశారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్? అసోసియేషన్? అధ్యక్షుడిగానూ ఉన్నారు.కపిల్? దేవ్? నాయకత్వంలో 1983లో ప్రపంచకప్? గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో ఐసీసీ ప్రపంచ కప్? గెలిచిన భారత అండర్?- 19 టీమ్?కు కోచ్?గా పనిచేశారు. 2022 అక్టోబర్‌లో రోజర్ %దీజజ×% 36వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన అధ్యక్షుడిగా ఉన్న కాలంలో టీమ్‌ఇండియా 2024 టీ20 వరల్డ్?కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గింది.ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఐపీఎల్? తరహాలో మహిళల ఫ్రాంచైజ్ క్రికెట్ లీగ్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్? ప్రారంభించారు. ఆటగాళ్లకు మెరుగైన ప్రోత్సాహకాలు, జీతం అందిచడంలో కృషి చేశారు. ఆటగాళ్లు డొమెస్టిక్? టోర్నమెంట్లలో పాల్గొనేలా చేయడం ద్వారా దేశీయ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం వంటివి ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే జరిగాయి.

## శశాంక్ సింగ్‌పై శ్రేయస్ అయ్యర్ ఆగ్రహం

పంజాబ్ కింగ్స్ రెండో క్వాలిఫైర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకుపోయింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 87 పరుగుల విజయవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు, అయితే మ్యాచ్ తర్వాత అతను చాలా కూల్‌గా ఉన్నట్టు కనిపించాడు కానీ అయ్యర్ తన జట్టు సభ్యుడు శశాంక్ సింగ్ పై మాత్రం చాలా కోపంగా ప్రదర్శించాడు, మ్యాచ్ ముగిసిన తర్వాత అతన్ని తిట్టాడు, కోపంగా ఏదో చెప్పాడు. చేతులు కలపకుండా వెళ్ళిపోయాడు.నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ క్వాలిఫైర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పంజాబ్ కింగ్స్ ముందు 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. పంజాబ్ 19 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో %ఖూా% చరిత్రలో రెండవసారి ఫైనల్‌కు చేరుకుంది. శ్రేయస్ అయ్యర్ తన కెప్టెన్సీలో 3 వేర్వేరు జట్లను ఫైనల్‌కు చేర్చిన తొలి కెప్టెన్ అయ్యాడు. పంజాబ్ లీగ్ దశను పాయింట్ల పట్టికలో నంబర్-1 స్థానంలో ముగించింది. వాస్తవానికి శశాంక్ సింగ్ బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు, పంజాబ్ మ్యాచ్‌ను గెలవడానికి చాలా క్లోజ్‌గా ఉంది. కానీ శశాంక్ 17వ ఓవర్‌లో 2 పరుగులు చేసి రన్ అవుట్ అయ్యాడు. ఆ సమయంలో పంజాబ్‌కు గెలవడానికి 21 బంతుల్లో 35 పరుగులు అవసరం. శశాంక్ వేగంగా పరుగెత్తలేదు, అందుకే అయ్యర్ ఆ సమయంలో చాలా కోపంగా ఉన్నాడు. ఎందుకంటే దీని తర్వాత మరో వికెట్ పడితే పంజాబ్ ఒత్తిడిలో పడే అవకాశం ఉంది.మ్యాచ్ ముగిసిన తర్వాత శశాంక్ అయ్యర్ ముందుకు వచ్చినప్పుడు అతని కోపం బయటపడింది. వీడియోలో శ్రేయస్ ఏదో తిడుతున్న విషయం కూడా వీడియోలో కనిపిస్తోంది. అతను కోపంగా అతనితో మాట్లాడాడు. శశాంక్ ఆ సమయంలో తలదించుకొని వెళ్ళిపోయాడు, ఇద్దరూ చేతులు కూడా కలపలేదు. శశాంక్ ఈ సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లో 145.95 స్ట్రైక్ రేట్‌తో 289 పరుగులు చేశాడు. ఇందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ఇప్పుడు పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నరేంద్ర మోడీ స్టేడియంలో జూన్ 3న టైటిల్ పోరు జరగనుంది. రెండు జట్లు తమ తొలి %ఖూా% ట్రోఫీని గెలవాలనే ఉద్దేశ్యంతో బరిలోకి దిగుతాయి. ఈ సీజన్‌లో రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌లు జరిగాయి, 2లో %=జదీ% 1లో పంజాబ్ గెలిచింది. అయితే మూడు మ్యాచ్‌లలో లక్ష్యాన్ని ఛేదించిన జట్టే గెలిచింది.



అయ్యర్ చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు వేర్వేరు జట్లను ఫైనల్ చేర్చిన తొలి కెప్టెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఫైనల్‌కు అర్హత సాధించిన పంజాబ్.. మంగళవారం జరిగే టైటిల్ ఫైట్‌లో మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో తలపడనుంది.ఐపీఎల్ 2020 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును టాప్ ప్లేస్‌లో నిలిపడమే కాకుండా ఫైనల్‌కు తీసుకెళ్లాడు. గతేడాది కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఆ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లడమే కాకుండా టైటిల్ కూడా అందించాడు. తాజాగా పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మరే కెప్టెన్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. శ్రేయస్ అయ్యర్ సూపర్ కెప్టెన్సీతో 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ చేరడమే కాకుండా ఫైనల్‌కు కూడా అర్హత సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే పంజాబ్ కింగ్స్ తొలి టైటిల్‌ను ముద్దాడనుంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ ఫైనల్ చేరడం ఇది రెండోసారి మాత్రమే. 2014లో ఆ జట్టు ఫైనల్ చేరినా కేకేఆర్ చేతిలో ఓటమిపాలైంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), తిలక్ వర్మ(29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44)లతో పాటు నమన్ ధీర్(18 బంతుల్లో 7 ఫోర్లతో 37) రాణించారు. పంజాబ్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ రెండు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, మార్కస్ స్టోయినీస్, విజయ్‌కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.అనంతరం పంజాబ్ కింగ్స్ 19 ఓవర్లలో 207 పరుగులు చేసి గెలుపొందింది. శ్రేయస్ అయ్యర్‌తో పాటు నెహాల్ వధేరా(29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48), జోష్ ఇంగ్లిస్(21 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38) రాణించారు. ముంబై బౌలర్లలో అశ్వని కుమార్ రెండు వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ పడగొట్టారు.



# ధీ మంచి టాలెంటెడ్ సింగర్

## చిన్మయి పాజిటివ్ కితాబు

స్టార్ సింగర్ చిన్మయి మీద కోలీవుడ్‌లో కొన్నేళ్ల నుంచి సింగింగ్ అవకాశాలు, డబ్బింగ్ ఆఫర్లు ఇవ్వొద్దని అక్కడ బ్యాన్ ఉంది. అయినా కూడా కొంత మంది మేకర్లు మాత్రం ఆమెతో పని చేస్తూనే ఉన్నారు. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఆమెకు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇక తాజాగా 'థగ్ లైఫ్' చిత్రంలోనూ చిన్మయి పాట పాడింది. ఆ పాటను తమిళంలో సింగర్ ధీ ఆలపించగా. తెలుగు, హిందీలో మాత్రం చిన్మయి పాడారు. అయితే థగ్ లైఫ్ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో, సింగర్ ధీ అందుబాటులో లేక పోవడంతో ఆ పాటను తమిళ్ లో చిన్మయి పాడారు. ఆ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో ఇంత మంచి వాయిస్‌ని ఇన్ని రోజులు ఎలా మిస్ అయ్యారు.. ఆమె మీదున్న బ్యాన్‌ను తీసేయండని నెటిజన్లు కామెంట్లు- చేస్తూ వచ్చారు.. అయితే తాజాగా దీని మీద చిన్మయి స్పందించింది.. 'సింగర్ ధీ అందుబాటులో లేకపోవడంతో నేను ఆ పాట పడాల్సి వచ్చింది. ఇంత రెస్పాన్స్ వస్తుందని అనుకోలేదు. కానీ నేను ఈ పాట పాడటం వల్ల మా ఇద్దరి మధ్య రెజ్లింగ్ అన్నట్టుగా పోటీ- పెట్టి చూస్తున్నారు, అలా పోల్చాల్సిన అవసరం లేదు. ఇది ఎంత మాత్రం పోటీ- కాదు. ఎందుకంటే సింగర్ ధీకి చాలా ప్రత్యేకమైన వాయిస్. ఆమెను ఎవ్వరూ ఇమిటేట్ చేయలేరు. ఆమె చాలా టాలెంటె-డ్. వయస్సులో కూడా చాలా చిన్నది. ముందు ఫ్యూచర్‌లో వంద మంది చిన్మయిల్ని, శ్రేయా ఘోషాల్ని బీట్ చేస్తుంది' అంటూ పొగిడేసింది చిన్మయి. ప్రజంట్ ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# కాలానుగుణంగా నటులు మారాల్సిందే

## నటి విద్యాబాలన్ అభిప్రాయం

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు- బెంగాలీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటు-ను విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.



# నా వ్యాఖ్యలు వక్రీకరిస్తే చేసేదేమీ లేదు

## నటుడు రాజేంద్ర ప్రసాద్

సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ నటించిన తాజా చిత్రం 'షష్టిపూర్తి' 'లేడీస్ -టైలర్' విడుదలైన 38 ఏళ్ల తర్వాత ఆయన, అర్చన ప్రధాన పాత్రల్లో ఈ చిత్రంలో నటించారు. పవన్ ప్రభ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా ఈ టీమ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. అందులో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ సరదాగా ఉంటానని అన్నారు. ఇళయరాజా పుట్టినరోజు నాడు ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఆయనకు నేనంటే ఎంతో అభిమానం, ప్రేమ. ఈ మధ్య కొన్ని కార్యక్రమాల్లో నేను మాట్లాడిన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. అది మీ సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. వాటిని తప్పుగా అర్థం చేసుకోవడం మీ ఖర్మ. నేనైతే ఇలానే ఎప్పుడూ సరదాగానే ఉంటాను. మీడియాను నా కుటుంబంగా భావిస్తాను. నన్ను మీరంతా అన్నయ్య అని పిలవడం నా అదృష్టం అన్నారు. ఈ మధ్య ఓ కార్యక్రమంలో నేను పరిచయం చేసిన హీరోయిన్, యాక్టర్ గురించి సరదాగా మాట్లాడాను. వాటిని తప్పుగా అనుకున్నారు. నేను ఇలానే ఉంటాను. ఎందుకంటే అన్నయ్యను కాబట్టి. పెళ్లిపుస్తకం నుంచి షష్టిపూర్తి వరకూ కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా నడిచింది. మీ అందరూ ఈ సినిమాను అదరించినందుకు ధన్యవాదాలు. మనం నటించే సినిమాల్లో మనం కనిపించకూడదు.. పాత్రలే కనిపించాలి. నాతో వర్క్ చేసిన నటీనటులంతా నాతో సరదాగానే ఉంటారు. అందులో తప్పేం లేదు అని రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎన్నో భిన్నమైన పాత్రల్లో నటించే అవకాశం వచ్చింది. అది దేవుడిచ్చిన వరం. నిజ జీవితంలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటామో.. సినిమాల్లోని పాత్రల్లో వచ్చే వాటిని కూడా ఎదుర్కోవాలి. అది ఆర్టిస్టుల బాధ్యత. షష్టిపూర్తిలో నా బాధ్యతను నిర్వర్తించాను. మీరంతా ఆదరించారు. ఇలాంటి పాత్రలే చివరి శ్వాస వరకూ చేయాలని కోరుకుంటాను.

# అక్టోబర్ 17నరానున్న సిద్ధూ .. తెలుసు కదా !

సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'తెలుసు కదా'. నీరజ కోన దర్శకురాలిగా పరిచయం కానున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. సిద్ధు తన స్టైల్‌లో ఫన్నీగా దీన్ని రివీల్ చేశారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ఇద్దరూ సిద్ధుతో వీడియో కాల్ మాట్లాడుతున్నట్లు- చూపిస్తూ.. అక్టోబర్ 17న ఈ సినిమా విడుదల కానున్నట్లు తెలిపారు



# ఖరీదైన వస్తువులకు నేను దూరం -మృణాల్

మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మాములుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షలోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్ని నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పుకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపులే వేలకు వేల డ్రేస్‌లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.

# మీ నెగెటివ్ ప్రచారం నా సినిమాను ఆపలేవు

## నా అభిమానులంతా నా వెంటే ఉన్నారు

## నటుడు ధనుష్ ఆవేశ పూరిత స్పీచ్



కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్ . ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర'. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటు-న్నారు. మీరెంత నెగెటివి ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారని ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అదరగొట్టారు. ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు. ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదని తెలిపారు. ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'కుబేర'లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు. అద్భుతంగా నటించారని.. నేషనల్ అవార్డు కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ధనుష్ దర్శకత్వంలో నటించాలనుందని నాగార్జున అన్నారు. అతను గొప్ప నటు-డని ప్రశంసించారు. ఇంత గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఎంతో గర్వంగా ఉందని రష్మిక తెలిపారు. ఈ కథ తనకెంతో నచ్చిందన్నారు.

# కమల్ క్షమాపణలు చెప్పేవరకు థగ్‌లైఫ్ ఆపాల్సిందే

## కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరికలు

కమల్ హాసన్ తన కొత్త సినిమా థగ్ లైఫ్ కర్ణాటకలో విడుదల కష్టంగానే ఉంది. ఆయన క్షమాపణ చెబితే తప్ప విడుదలకు అంగీకరించమని అక్కడి సినీ వర్గాలు హెచ్చరించాయి. కన్నడ తమిళం నుంచి పుట్టిందని కామెంట్స్ చేయడం వివాదానికి కారణమైంది. కర్ణాటకలోని ప్రజలు, పలు సంఘాలు కమల్ హాసన్ తీరును తప్పుపట్టాయి. ఆయన సినిమా విడుదలకు అనుమతించబోమని హెచ్చరించాయి. కమల్ హాసన్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పకుంటే, ఆయన సినిమా థగ్ లైఫ్‌ని రాష్ట్రంలో విడుదలకు అనుమతించ బోమని కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరించింది. ఆయన క్షమాపణ చెప్పకపోతే, థగ్ లైఫ్ కర్ణాటకను నడవదు. ఇది ఇండస్ట్రీ గురించి కాదు, ఇది రాష్ట్రం గురించి. రాజకీయ పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి, కన్నడ అనుకూల సంస్థలు ఆయన స్పందించాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. ఆయన క్షమాపణ లేకుండా సినిమా విడుదల కష్టం. మా ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కమల్ హాసన్ సినిమాను ప్రదర్శించేందుకు సిద్ధంగా లేరు. ఈ సినిమా ఇక్కడ ఎలా విడుదల అవుతుందని కర్ణాటక ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎం. నరసింహాలు అన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685